# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - I (2014-15)

## 6వ తరగతి - తెలుగు

విద్యార్థిపేరు : ........................................................................ సమయం : 2.30 గం.

రోలు నెం. : ........................................................................ మార్కులు : 100

| విద్యా ప్రమాణాలు | వినడం ఆలోచించి మాట్లాడడం | ధారాళంగా చదవడం అర్థం చేసుకోవడం | స్వీయరచన | సృజనాత్మకత | పద జాలం | ప్రశంస | భాషాం శాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | మౌఖికం | I అ,ఆ,ఇ | II అ,ఆ | III 1,2,3 | IV- ఎ అ,ఆ,ఇ,ఈ,ఉ | మౌఖికం | IV- బి అ,ఆ,ఇ,ఈ,ఉ | |
| కేటాయించిన మార్కులు | 05 | 20 | 30 | 20 | 10 | 05 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

**మౌఖిక పరీక్ష - 10 మార్కులు**

**సూచన : మౌఖిక పరీక్ష 10 మార్కులకు నిర్వహించాలి. వీటిలో 'వినడం - మాట్లాడం' సామర్థ్యాన్ని 05 మార్కులకు, ప్రశంస సామర్థ్యాన్ని 05 మార్కులకు పరీక్ష నిర్వహించి, మార్కులు నమోదు చేయాలి.**

**రాత పరీక్ష - 90 మార్కులు**

**I. ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం. 20 మార్కులు**

**(అ) కింది పేరాను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5**

ఒరే పెద్దబ్బా! చెంగల్రాయుడు! నీవు, నీ పెళ్ళాం బిడ్డల్తో ఇల్లు వదిలి వెళ్ళిపోయి ఆరు నెల్లాయ. ఇంతకాలం అతీగతీ తెల్పకుండా పోతివి. నువ్వు కాల్దీసి బయట పెట్టే నాటికి నీ పెళ్ళాం కడుపుతో వుంది. ఆ పిల్ల తీర్థమాడిందో లేదో తెలియకపోయ. నీకంటే నాలుగాకు లెగజదివినోడే నీ తమ్ముడు గూడా మిలటరీలో సేరతాననీ వెళ్ళినోడు. వాడు మిలటరీలో సేరినాడో, లేకుంటే బెంగుళూర్లో మూటలే మోస్తా వుండడాడో తెలియదు. ఇక్కడ పరిస్థితి జూడబోతే నానాటికీ దిగజారి పోతా వుంది. ఒక్క బోరింగు బాయిలో దప్పితే యింకెక్కడా నీళ్ళు లేవు. వరిమళ్ళ ఆశ ఎప్పుడో వదలుకొన్ని. తడి సాలక సెరుకు దోటలు గూడా వాడిపోయ. గరిక పోసయినా నోటికి దొరక్క గొడ్డు గోదలన్నీ ఎముకల గూళ్ళయి పోయ. రైతులు దిగులుతో చిక్కి సగమైపోయిరి. మన వాడలో నాలుగైదు కుటుంబాలు దప్పితే మిగిలినోళ్ళందరూ ఇతర ప్రాంతాలకు వలసపోయారని" ముసలి తండ్రి. పెద్ద కుమారునికి ఉత్తరం ద్వారా తెలిపాడు.

1) పై పేరాలోని మాటలు ఎవరు, ఎవరితో అన్నారు?

జ.

.......................................................................................................................................

2) ముసలి తండ్రి, పెద్ద కుమారుని గురించి ఏమన్నాడు?

జ.

.......................................................................................................................................

3) ముసలి తండ్రి, చిన్నకుమారుని గురించి ఏమన్నాడు?

జ.

.......................................................................................................................................

4) పై పేరాలోని విషయాన్ని బట్టి గ్రామ పరిస్థితులు ఎలా ఉన్నాయి?

జ.

.......................................................................................................................................

5) నాడు సమాచారాన్ని ఉత్తరాలు ద్వారా పంపేవారు కదా! ఈనాడు సమాచారం పంపడానికి వేటిని ఉపయోగిస్తున్నాం?

జ. .......................................................................................................................................

**(ఆ) కింది పద్యం చదవండి. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.** **5 × 2 = 10 మా**

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తు లిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్

1) కాలిన ఇనుము మీద నీళ్ళు పడితే........................ (     )

(అ) గడ్డ కడుతాయి (ఆ) ఆవిరైపోతాయి (ఇ) పాదరసంలా మారుతాయి

2) నీళ్ళు ఈ ఆకు పైన పడితే ముత్యాల్లా కనిపిస్తాయి. (     )

(అ) రావి ఆకుపైన (ఆ) మామిడి ఆకుపైన (ఇ) తామరాకుపైనా

3) మనిషి అధములలో చేరితే........... (     )

(అ) అధముడౌతాడు (ఆ) మధ్యముడౌతాడు (ఇ) ఉత్తముడౌతాడు

4) పై పద్యములో 'శుక్తి' అనే పదానికి అర్థం (     )

(అ) వజ్రం (ఆ) ముత్యం (ఇ) ఇనుము

5) నీళ్ళు ఇక్కడ పడితే 'మణుల్లా' మారుతాయి (     )

(అ) కాలిన ఇనుము మీద (ఆ) తామరాకు పైన (ఇ) ముత్యపు చిప్పలో

**(ఇ) కింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5**

పాండురాజుకు గల ఐదుగురు కుమారులలో భీముడు రెండోవాడు. భీముని అన్న ధర్మరాజు. అర్జునుడు, నకులుడు, సహదేవుడు భీముని తమ్ముళ్ళు. ఈ ఐదుగురినీ పంచ పాండవులంటారు. పాండురాజు అన్నయ్య ధృతరాష్ట్రుడు. ఆయన హస్తినా పురానికి రాజు. ధృతరాష్ట్రుడికి నూరుగురు కుమారులు. వీరినే కౌరవులు అంటారు. కౌరవులలో పెద్దవాడు దుర్యోధనుడు. బాల్యంలో కౌరవులు, పాండవులు కలిసి చదువుకునే వారు. రకరకాల ఆటలు ఆడేవారు.

1) పాండవులెందరు? వారి పేర్లేమి?

జ. ..........................................................................................................

2) ధృతరాష్ట్రుడు ఎవరు? ఆయన ఏ ప్రాంతానికి రాజు?

జ. ..........................................................................................................

3) కౌరవులు ఎవరు? వారు ఎందరు?

జ. ..........................................................................................................

4) కౌరవ, పాండవులు బాల్యంలో ఎలా ఉండేవారు?

జ. ..........................................................................................................

5) మీకు తెలిసిన ఆటల పేర్లు రాయండి?

జ. ..........................................................................................................

## II. స్వీయ రచన 30 మార్కులు

**(అ) కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏ వైనా <u>రెండింటికి</u> సమాధానాలు రాయండి. 2 × 10 = 20**

1) మీ పాఠశాలలో నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమాన్ని గురించి మీ సొంత మాటల్లో రాయండి.

2) 'మ్రోగిన గంటలు' పాఠ్య సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

3) 'స్నేహబంధం' కథను క్లుప్తంగా సొంతమాటల్లో రాయండి.

1.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2.జ. ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**(ఆ)** **కింది లఘు ప్రశ్నలలో ఏవైనా ఐదింటికి సమాధానాలు రాయండి.** **5 × 2 = 10**

1) అహంకారం వలన కలిగే నష్టాలు ఏవి?

జ. ..............................................................................................

..............................................................................................

2) గుడిగంటలు నిరంతరం మ్రోగాలంటే ప్రజలు ఎలా మారాలి? ఏం జరగాలి?

జ. ..............................................................................................

..............................................................................................

3) ఏ పనిలోనైనా విజయం సాధించాలంటే ఏ లక్షణాలుండాలి? వాటికోసం మీరేం చేస్తారు?

జ. ..............................................................................................

..............................................................................................

4) కాకి, ఎలుక, తాబేలు దగ్గరకు జింక పరిగెత్తుతూ రావడానికి గల కారణమేమి?

జ. ..............................................................................................

..............................................................................................

5) దిన పత్రికలలో ఏ ఏ వార్తలు ఉంటాయి. అందులో మీకిష్టమైన వార్తలు ఏవి?

జ. ..............................................................................................

..............................................................................................

5) మీ తల్లిదండ్రులకు మీరెలా సేవ చేయగలచారో రాయండి.

జ. ..............................................................................................

..............................................................................................

**III.** **సృజనాత్మకత** **20 మార్కులు**

**(అ)** **కింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానం రాయండి.** **2 × 10 = 20**

(1) కన్నబిడ్డలకు దూరమై బాధపడే తండ్రి 'ఆత్మకథ'ను రాయండి.

(2) "మణిపూసలు" పాఠం ఆధారంగా నీతివాక్యాలు రాయండి.

(3) "జాతీయ జెండా" గొప్పతనాన్ని వివరించే గేయాన్ని లేదా కవితను రాయండి.

1. జ. ..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

2. జ. ............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

**IV. (ఏ) పదజాలం** **(10 మార్కులు)**

**(అ) కింది పదాలకు అర్థాలు రాసి, సొంత వాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

1. పతాకం = ........................ , ........................................................................

2. జలము = ........................ , ........................................................................

**(ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి సమానార్థాన్ని తెలిపే పదాలను రాయండి.** **2 × 1 = 2**

1. కృష్ణ కుచేలుర చెలిమి గొప్పది.

జ. ............................................................................................................

2. మహిలో విలువైన ఖనిజాలున్నాయి.

జ. ............................................................................................................

**(ఇ) కింది వాక్యాలలో ఉన్న ప్రకృతి, వికృతి పదాలను గుర్తించి, రాయండి.** **2 × 1 = 2**

1. దేశభాష లందు తెలుగు లెస్స. అలాంటి బాసను గౌరవించాలి.

జ. ............................................................................................................

2. రాత్రి సమయంలో చెప్పులు లేకుండా బయటకు వెళ్ళరాదు. ఎందుకంటే రాతిరి పూట పాములు తిరుగుతుంటాయి.

జ. ............................................................................................................

**(ఈ) కింది వాక్యాలను వ్యతిరేక వాక్యాలుగా మార్చిరాయండి.** **2 × 1 = 2**

1. గుడి గంటలు వాటంతట అవే మోగుతాయి.

జ. ............................................................................................................

2. వర్షాలు కురిసినందుకు రైతులు సంతోషంగా ఉన్నారు.

జ. ............................................................................................................

(ఉ) కింది పదాలను ఒకే వాక్యంలో ఉపయోగిస్తూ, సొంత వాక్యాలు రాయండి. 2 × 1 = 2

1. ధనికులు – పేదలు

జ. ........................................................................................................

2. పూజలు – బుద్ధి

జ. ........................................................................................................

**IV. (బి) భాషాంశాలు (10 మార్కులు)**

**(అ) కింది వాక్యాలలోని పరుషాలను, సరళాలను గుర్తించి, రాయండి. 2 × 1 = 2**

1. కష్టపడి చదివితే ఫలితం తప్పక ఉంటుంది.

జ. ........................................................................................................

2. గాలి బలంతో కలం జలంలో పడింది.

జ. ........................................................................................................

**(ఆ) కింది భాషా భాగాలను అర్థవంతంగా జతపరచండి. 4 × ½ = 2**

| | | | |
|---|---|---|---|
| 1. | నామ వాచకం | ( ) | అ. తిన్నాడు |
| 2. | సర్వనామం | ( ) | ఆ. ఎర్రని |
| 3. | విశేషణం | ( ) | ఇ. తేజశ్విని |
| 4. | క్రియ | ( ) | ఈ. అతడు |

**(ఇ) కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి. 2 × 1 = 2**

1. చాలినంత = ........................... + ........................... =
2. వచ్చిరిపుడు = ........................... + ........................... =

**(ఈ) కింది విభక్తులను అర్థవంతంగా జతపరచండి. 4 × ½ = 2**

| | | | |
|---|---|---|---|
| 1. | డు, ము, వు, లు | ( ) | అ. తృతీయా విభక్తి |
| 2. | ని, ను, లన్, కూర్చి | ( ) | ఆ. పంచమీ విభక్తి |
| 3. | చేతన్, చే, తోడన్, తో | ( ) | ఇ. ద్వితీయ విభక్తి |
| 4. | వలన, కంటే, పట్టి | ( ) | ఈ. ప్రథమా విభక్తి |

**(ఉ) కింది వాక్యాలను ఒకే వాక్యంగా మార్చి రాయండి. 2 × 1 = 2**

1. శ్రీకాంత్ అన్నం తిన్నాడు.
శ్రీకాంత్ బడికి వచ్చాడు.

జ. ........................................................................................................

2. అరుణ ఊరికి వెళ్ళింది.
అరుణ సినిమా చూసింది.

జ. ........................................................................................................